## సిఎం చంద్రబాబును కలిసిన దేశం మహిళానేతలు

**నందిగామ, ఆగస్టు 4, (ప్రభాతవార్త):** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మహిళ అధ్యక్షురాలుగా రాష్ట్ర మహిళా కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి నందిగామ మాజీ సర్పంచ్ ఎంపిటిసిగా ప్రజల సమస్యలు తీర్చి అందరి చేత ప్రశంసలు అందుకున్న టిడిపి మహిళా నాయకులు వంగిపురం నీలమ్మ పలువురు దేశం మహిళా నేతలు ఆంధ్రప్రదేశ్ సిఎం నారాచంద్ర బాబును మర్యాద పూర్వకంగా కలిసి బోకే ఇచ్చి అభినందనలు తెలిపారు. ఎన్నో ఏళ్ల తర్వాత కనబడిన తన అభిమానిని గుర్తెరిగిన సిఎం చంద్రబాబునాయుడు స్పందిస్తూ అమ్మా ఎలాగున్నా వని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



సిఎం చంద్రబాబుకు పూలబొకే ఇచ్చి అభినందనలు తెలిపిన నీలమ్మ

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## పీర్జాదిగూడ, మేడిపల్లి, చెంగిచెర్లలో ఘనంగా బోనాలు

**బోడుప్పల్, ఆగస్టు 4 (ప్రభాతవార్త):** పీర్జాదిగూడ, మేడిపల్లి, చెంగిచెర్లలో ఆదివారం అమ్మవారి బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకటరెడ్డి, ఘట్‌కేసర్ మాజీ జడ్పిటిసి సభ్యుడు, బోడుప్పల్ నగర బిఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, స్థానిక కార్పోరేటర్లు హరికంకరరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు రఘువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

## ఆపదలో ఉన్నవారికి సిఎం రిలీఫ్‌ఫండ్
### ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**శంషాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సిఎం రిలీఫ్‌ఫండ్ పథకాన్ని ప్రవేశపెట్టి అందరికీ అండగా నిలుస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని వివిధ వార్డులకు చెందిన సిఎం రిలీఫ్‌ఫండ్ లబ్ధిదారులకు ఆదివారం 12,50,000 రూపాయల సిఎం సహాయ నిధి చెక్కులు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. అర్హులైన వారందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సుష్మా మహేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బండిగోపాల్ యాదవ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్‌గౌడ్ కౌన్సిలర్లు చెన్నం అశోక్ వై కుమార్ జాంగీర్‌ఖాన్ మురళి యాదవ్ ప్రవీణ్‌గౌడ్ కొనమోల శ్రీనివాస్ సురేష్‌గౌడ్ జ్ఞానేశ్వర్‌యాదవ్ అజార్ చందు బంటి విజయ్‌గౌడ్ మనోహర్‌గౌడ్ మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్.రవీంద్ర యాదవ్

**కొడంగల్,ఆగస్టు 4,ప్రభాతవార్త:** స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని యువసేన ఫ్రెండ్స్ సభ్యులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సంధ్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్.రవీంద్ర యాదవ్ మాట్లాడుతూ... రక్తదానం ప్రాణదానంతో సమానమని తెలిపారు. గత 9 సంవత్సరాలుగా యువసేన సభ్యులు చేస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మందికి రక్తదానం చేయడం జరిగిందన్నారు. వాస్తవానికి వికారాబాద్ జిల్లాలో రక్తం కొరత చాలా ఉందని, రక్తంలేక ఇబ్బందులు పడుతున్నామని ఆయన అన్నారు. ప్రస్తుతం యువసేన సభ్యులు పాలమూరుకు రక్తదానం చేస్తామని మాటిచ్చారని అందు కోసం వికారాబాద్‌కు అడగలేకపోతున్నామని తెలిపారు. అనంతరం సీఐ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ... స్నేహితులు అంటే ఆటపాటల్లోనే కాదు, సేవా కార్యక్రమల్లో సైతం మొందుకు కలిసిరావాలని సూచించారు. 9 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం రక్తదానం చేయడం ఎంతో అభినందనీయం అని తెలిపారు. డాక్టర్.సాకేత్ మాట్లాడుతూ... డాక్టర్‌గా చదువుకొంటున్నా సమయంలో దాదాపు 1250 మందితో కలిసి గ్రూపు చేయడం జరిగిందని ఎక్కడ ఏవరికి రక్తం అవసరం వచ్చిన గ్రూపులో పోస్టు చేయడంతో వెంటనే వెళ్లి రక్తం ఇస్తారని అన్నారు. ఆదివారంరోజు మొత్తం 49 మంది యువకులు రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరినాథ్‌నెహ్రూ, బసప్ప, యువసేన సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
### మేడ్చల్ జిల్లా పంచాయతీ అధికారి కె.వెంకయ్య

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 4, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛధనం-పచ్ఛధనం కార్యక్రమాన్ని జిల్లాలోని గ్రామాల్లో ప్రజలను భాగస్వాములను చేస్తూ విజయవంతం చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శిలకు మేడ్చల్ జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) కె.వెంకయ్య సూచించారు. ఈ నెల 5నుంచి 9వ తేదీ వరకు స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమంను గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీల కార్యదర్శులు నిర్వహించాలని, అందరిని భాగస్వాములను చేయాలని ఆయన స్పష్టం చేశారు. 5న స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమం ర్యాలీలు, సమావేశాలు, వీధికుక్కల బెడద, తడిపొడి చెత్త అంశాలపై చర్చించనున్నారు. 6న త్రాగునీరు, వర్షం నీటి సంరక్షణ, పరిశుభ్రత పలు అంశాలపై కార్యక్రమం జరుగ నుంది. 7న మురుగుకాలువల శుభ్రం, నీటి నిల్వలు, నీరు నిలిచిన ప్రాంతాలు, గుంతలు, ఇంకుడు గుంతలు పలు అంశా లపై చర్చ జరుగనుంది.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**కీసర, ఆగస్టు 4, ప్రభాతవార్త** యాద్గార్‌పల్లిలోని గ్రామ శివారులో ఉన్న సిద్దార్థ ఫామ్‌హౌజ్‌లో సందీప్‌రెడ్డి అనే వ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. ఆదివారం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. కీసర పోలీసుల కథనం ప్రకారం కాప్రా ప్రాంతంలోని పార్లేజి కంపెనీకి చెందిన 12మంది తోటి ఉద్యోగులు కలిసి కీసర మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామ శివారులో ఉన్న ఫామ్‌హౌజ్‌లో గెట్టుగెదర్ చేసుకోవటానికి శనివారం సాయంత్రం వచ్చినట్లు, రాత్రికి కొందరు స్నేహితులు మద్యం సేవించినట్లు తెలిపారు. అయితే తెల్లవారు జామున స్విమ్మింగ్‌పూల్‌లో సందీప్‌రెడ్డి పడిఉన్నట్లు తెలిపారు. అయితే వెంటనే చీర్యాలలోని హాస్పిటల్‌కు తరలించినట్లు, అప్పటికే సందీప్‌రెడ్డి మృతిచెందినట్లు తెలిపారని అన్నారు. అయితే 12మంది వరకు కంపెనీలో పనిచేసే వారు కలిసి ఫామ్‌హౌజ్‌కు వచ్చినట్లు తెలిపారు. అయితే పోలీసులు సంఘటన విషయం తెలుసు కుని సందీప్‌రెడ్డి ఎలా మృతిచెందారనే విషయంపై ఆరా తీస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతి అనుమా నస్పదంగ ఉన్నట్లు పలువురు భావిస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ మార్చ్యూరికి పోలీసులు తరలించారు. మృతిచెందిన సందీప్‌రెడ్డి స్వనివాసం పెద్దపల్లి జిల్లా ఓదెలు మండలం జిలాకుంట గ్రామం అని పోలీసులు తెలిపారు. కీసర పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు స్వచ్ఛదనం-పచ్చదనం
## ప్రారంభించనున్న ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా కలెక్టర్ గౌతమ్‌లు



స్వచ్ఛదనం-పచ్చదనం పోస్టర్ కరపత్రాలను ఆవిష్కరించిన కమిషనర్ ఆర్.వెంకట గోపాల్,పాల్గొన్న మేనేజర్,సిబ్బంది తదితరులు

**శామీర్‌పేట, ఆగస్టు 4, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం మున్సిపాల్టీ పరిధిలో ఈ నెల 5నుంచి 9వ తేదీ వరకు కొనసాగనున్నట్లు, సోమవారం ఉదయం తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద విద్యార్థుల ర్యాలీతో కార్యక్రమం ప్రారంభం అవుతుందని దీనిలో అందరు పాల్గొని విజయవంతం చేయాలని తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట గోపాల్ పిలుపునిచ్చారు. ఆదివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ శ్రావణ్‌కుమార్‌తో పాటు సిబ్బంది పాల్గొని స్వచ్ఛదనం,పచ్చదనం కార్యక్రమం అమలు పోస్టర్‌ను,కరపత్రాలను కమిషనర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగ కమిషనర్ ఆర్.వెంకటగోపాల్ మాట్లాడుతూ తూంకుంట మున్సిపాల్టీలో స్వచ్ఛదనం-పచ్చదనం ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అథితిలుగా ప్రశాంత్ జీవన్ పాటిల్ (ఐఏఎస్), జిల్లా కలెక్టర్ గౌతమ్‌లు విచ్చేస్తున్నట్లు, దీనికి వారితో పాటు జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్త, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, వైస్‌చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు, వెల్ఫేర్ సంఘాల సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు,సిబ్బంది పాల్గొనటం జరుగుతుందన్నారు. దీనిలో పట్టణ ప్రజలు కూడ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమ కరపత్రాలను మున్సిపల్ సిబ్బంది పంపిణీ చేశారు. ఈ నెల 5వ తేదీ నుంచి 9వరకు రోజు వారీగ కార్యక్రమాలు మున్సిపాల్టీలోని అన్ని వార్డులలో కార్యక్రమాలు ఉంటాయని ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్‌తో పాటు మేనేజర్ శ్రావణ్‌కుమార్, మున్సిపల్ అధికారులు, బిల్‌కలెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

## ఎంపి ఈటలకు దన్యవాదాలు

**మేడ్చల్, ఆగస్టు 4. ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన సందర్భంగా ముందునుంచి మాదిగలకు ఎన్నుదన్నుగా ఉన్న మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌కు ఆదివారం ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దన్యవాదాలు తెలిపారు. మేడ్చల్ మండల పరిధిలోని పూడూర్ గ్రామ శివారులో గల ఎంపి నివాసానికి నాయకులు తరలివెళ్లి ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కళామండల జాతీయ అధ్యక్షుడు అశోక్ మాదిగ, ఎమ్మెస్ జిల్లా అధ్యక్షుడు రామచందర్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి శివకుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా యువసేన అధ్యక్షుడు పరుశురాం, జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్, నాయకులు శంకర్, శ్రీను, యాదగిరి, బాల్ నర్సింహ, చంద్రశేఖర్, రవి, స్వామి, యాదయ్య, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్, ఆగస్టు 4. ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపాలిటీకి చెందిన లబ్ధిదారులకు ఆదివారం ఎమ్మెల్యే మల్లారెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. మున్సిపాలిటిలోని 17వ వార్డుకు చెందిన వీరేష్‌కు రూ 10,500లు, సాజిదా బేగంకు రూ 21 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా సహాయం మంజూరి అయ్యింది. ఈ సహాయ చెక్కులను ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సందీప్ గౌడ్, మహేష్ యాదవ్, సంతోష్ గౌడ్, రేవంత్, సాయిరెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో చైన్ స్నాచింగ్

**మేడ్చల్, ఆగస్టు 4. ప్రభాతవార్త :** మహిళ మెడలోంచి గొలుసును దొజుకెళ్లిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్ గ్రామంలో చుక్కమ్మ అనే వృద్దురాలు ఇంటికి ఆదివారం ఉదయం లోన్ ఇస్తామంటూ గుర్తు తెలియని వ్యక్తులు బైక్ పై వచ్చారు. ఆ సమయంలో చుట్టు పక్కల ఎవరు లేరని గమనించిన వారు మహిళ మెడలోంచి మూడు తులాల బంగారు గొలుసు లాక్కుని పారిపోయారు. ఆమె తెరుకుని అరిచే లోపు వారు పరారయ్యారు. అనంతరం ఆమె మేడ్చల్ పోలీస్:స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేను నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



డ్రగ్స్ అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డైరక్టర్ సందీప్‌శాండిల్య

## మాదకద్రవ్యాల రహిత తెలంగాణ చేయాలి
### టిజిఏఎన్‌బి డైరక్టర్ సందీప్‌శాండిల్య

**ఘట్‌కేసర్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** విద్యార్థులు డ్రగ్స్ దూరంగా ఉండాలని తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో (టిజిఏఎన్‌బి) డైరక్టర్ సందీప్‌శాండిల్య అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో రెండు రోజుల పాటు యాంటీ డ్రగ్స్, యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సు నిర్వహించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం, పరిమాణాలు, మాదకద్రవ్యాల సైక్రోట్రోపిక్ పదార్థాల ప్రతికూల ప్రభావాలు, ప్రస్తుత మాదకద్రవ్యాల దృష్టాంతంలో బాధ్యతలపై విద్యార్థులకు ఏడీసీల వారిగా అవగాహన కల్పించారు. సదస్సులో ఆయన పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారీ భారిన పడకూడదని డ్రగ్స్ అల వాటైతే జీవితం నాశనం అవుతుందన్నారు. డ్రగ్స్ తీసుకున్న వారు డ్రగ్స్ వెంటనే మానేసి తిరిగి వాటి జోలికి వెళ్లకుండా తమ జీవితాలను కాపాడుకోవాలన్నారు. మాదకద్రవ్యాల భారిన పడ్డవారు తగిన కౌన్సిలింగ్ తీసుకొని మళ్లి పునర్జన్మ ప్రారంభించాలని ఆయన సూచించారు. సమాజంలో ఒక పెద్ద మహమ్మారీగాడ్రగ్స్ విజృభిస్తుందని యాంటీ డ్రగ్స్, సైబర్ సెక్యూరిటీ, యాంటీ ర్యాంగింగ్ అనే వాటిని సమాజం నుంచి తరిమికొట్టే దానిలో అందరూ భాగస్వాములై దానికి సంబంధించిన అధికారులతో కలిసి చర్యలును తీసుకోవాలన్నారు. నివాస ప్రాంతాల్లో డ్రగ్స్ సరఫరా, సేవించే వారిపైపోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈసందర్భగా మాద కద్రవ్యాల రహిత తెలంగాణకు దోహదపడతామని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. టిజిఏఎన్‌బి డైరక్టర్ సందీప్ శాండిల్యను సన్మానించి పూలమొక్కను అందజేశారు. ఈకార్యక్రమంలో యాంటీ నార్కొటిక్స్ బ్యూరో డిఎస్‌పీలు రమేశ్‌రెడ్డి, సుబ్బరామిరెడ్డి, మల్కాజ్‌గిరి ఏసీపీ చక్రపాణి, ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్‌రావు, ప్రవీణ్, రాంపప్రసాద్, అనురాగ్ వర్సిటీ వీసీ అర్చన మంత్రి, సీఈఓ ఎస్.నీలిమ, ఇంజనీరింగ్ డీన్ విజయ్‌కుమార్, స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ ఎం.శ్రీనివాస్‌రావు, ఏయూ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ చెన్నకేశ్ మల్లేశ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**శామీర్‌పేట, ఆగస్టు 4, ప్రభాతవార్త** ఉద్దెమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవతరగతి 2005-2006 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కేశవరంలోని సంగీత పంక్షన్‌హాల్‌లో ఘనంగ జరిగింది. ఆదివారం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగ జరిగింది. నాటి విద్యార్థులు అందరు ఒకే వేధిక మీదకు చేరి ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగ జరుపుకున్నారు. నాటి తోటి విద్యార్థులు పరిచయాలు చేసుకుని జ్ఞాపకాలను, ప్రస్తుత పనిని, నాటి ఉపాధ్యాయుల తీరును జ్ఞాపకం చేసుకుని అందరు సంతోషంగ గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అందరు ఒకే వేధికకు చేరి ఆత్మీయ సమ్మేళనంలో సంతోషంగ పాల్గొన్నారు.

# మంత్రి వెంకట్‌రెడ్డికి కాంగ్రెస్ నేతల స్వాగతం



మంత్రి వెంకట్‌రెడ్డికి ఘట్‌కేసర్ టోల్‌ప్లాజా వద్ద స్వాగతం పలుకుతున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్, చైర్‌పర్సన్ పావనిజంగయ్యయాదవ్, బిబ్లాక్ అధ్యక్షులు మహేశ్‌గౌడ్


**ఘట్‌కేసర్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ ఓఆర్ఆర్ టోల్‌ప్లాజా వద్ద ఆదివారం రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు స్వాగతం పలికారు. ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులను పరిశీలించడానికి మంత్రి ఓఆర్ఆర్ మీదుగా ఘట్‌కేసర్ టోల్‌ప్లాజా వద్ద దిగి నారపల్లి భాగ్యనగర నందనవనంకు వెళ్లారు. ఈసందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ తదితరులు సన్మానం చేసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఘట్‌కేసర్‌లో రైల్వేవంతెన నిర్మాణ పనులు జరుగుతున్నందున గేటు, రహదారిని మూసి వేయడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రత్యామ్నాయంగా నారాయణగార్డెన్ ్స నుంచి ఎదులాబాద్‌రోడ్డు వియూపి వరకు బిటీ రోడ్డు నిర్మించేందుకు రూ.70 లక్షలు మంజూరు చేయాలని చైర్‌పర్సన్ మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో పోచారం కౌన్సిలర్ బాలగౌని వెంకటేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, కోశాధికారి పి.శశిధరణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, ఎస్‌సీ సెల్ అధ్యక్షులు మోత్కుపల్లి శ్రీనివాస్, పట్టణ మాజీ అధ్యక్షులు మెరుగు నరేశ్‌గౌడ్, నాయకులు ఎండి.సిరాజుద్దీన్, మహ్మద్ అబ్దుల్‌ఖయ్యూమ్, బింగి రాజేందర్‌గౌడ్, బొక ్క సత్తిరెడ్డి, రాజారత్నం, శివరాత్రి సురేశ్, ఫయిమ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో బోనాల ఉత్సవాలు



బోనాల ఉత్సవాల్లో పాల్గొని పూజలు చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 4, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం తెలంగాణ సంస్కతి సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలు ఘనంగా కన్నుల పండుగగా జరిగాయి. బోనాల ఉత్సవాలకు స్థానిక శాసనసభ్యులు మల్లారెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యేలు పాల్గొని ఆలయాలను సందర్శించి పూజలు చేశారు. మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ, పోచారం, నారపల్లి, రాజీవ్ గృహకల్ప కాలనీ తదితర చోట్ల బోనాల ఉత్సవాలు జరిగాయి. భక్తి శ్రద్ధలతో భక్తులు ఏర్ర పోచమ్మ, నల్ల పోచమ్మ, మహంకాళమ్మ, ముత్యాలమ్మ, మైసమ్మ తదితర అమ్మవార్లకు బోనాలు సమర్పించి మ్రొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు మెట్టు బాల్ రెడ్డి, సింగిరెడ్డి సాయిరెడ్డి, ఎ.శైలజ, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, మంద సంజీవరెడ్డి, బండారి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యేలు మలిపెద్ది సుధీర్ రెడ్డి, మైనంపల్లి హన్మంత్‌రావు, జడ్పీ తాజా మాజీ చైర్మన్ ఎం. శరత్‌చంద్రారెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్, నక్క ప్రభాకర్ గౌడ్, కౌన్సిలర్ బాలగోని వెంకటేశ్ గౌడ్, ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ బద్దం అనంత్‌రెడ్డి, సామల సందీప్ రెడ్డి, సామల యాదిరెడ్డి తదితరులు మున్సిపల్ పరిధిలోని ఆయా దేవాలయాలను సందర్శించి పూజలు చేశారు.



బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, హన్మంతరావు తదితరులు.

## నేవీరాడార్ ఏర్పాటును ఆపకుంటే ఉద్యమం ఉధృతం

**పూడూరు, ఆగస్టు 4. ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా దామగుండం అటవీ ప్రాంతంలో ప్రభుత్వం ఏర్పాటు చేయదలిచిన నేవీరాడార్ స్టేషన్ ఏర్పాటును వెంటనే నిలుపుదల చేయకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పలు ప్రజాసంఘాలు హెచ్చరించాయి. దామగుండం అటవీ ప్రాంతంలో నేవీరాడార్ స్టేషన్ ఏర్పాటును నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం పూడూరు మండలం కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో




ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు తదితరులు

ఎఐకెఎంఎస్, పిఓడబ్ల్యూ,పిడిఎస్‌యు జిల్లా కమిటీల అద్వర్యంలో సేవ్ దామగుండం, సేవ్ వికారాబాద్ అంటూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆయా సంఘాల జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మహేందర్,శ్రీనివాస్,మల్లేష్,గీతలు మాట్లాడుతూ ప్రశాంతమైన అటవీ ప్రాంతంలో సుమారు 12 లక్షల చెట్లను నరికి నేవీరాడార్‌ను ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. కనీసం ప్రజాభిప్రాయం తీసుకోకుండ, పర్యావరణ పరిరక్షణ చట్టానికి వ్యతిరేకంగా ఏర్పాటుకు సిద్ధమైన ఈ ప్రాజెక్ట్‌ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 48ఎ నిబంధనలకు వ్యతిరేకంగా ఎర్పాటు చేస్తున్న ఇట్టి నేవీ రాడార్ స్టేషన్‌ను నిలుపుదల చేయకుంటే ప్రజా సంఘాల అద్వర్యంలో పెద్దఎత్తున ఉధ్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి రాజేష్,ఎఐకెఎంఎస్ జిల్లా నాయకులు రాములు,పిడిఎస్‌యు విధ్యార్థిసంఘం నాయకులు జైపాల్, శ్రీకాంత్,అశోక్,సురేష్,ప్రభావతి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు బస్వరాజ్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

**శామీర్‌పేట, ఆగస్టు 4, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన మూడుచింతలపల్లి గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచార కార్యక్రమం జరిగింది. ఆదివారం మూడుచింతపల్లి మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద త్రైత సిద్ధాంతం -ప్రభోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేధిక హైదరాబాద్ కమిటీ వారి ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగింది. త్రిమత ఏకైక గురువు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సు అవార్డు గ్రహీత ఆచార్య ప్రభోధానంద యోగీశ్వరుల వారు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంధాలను ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకోవటానికి మధ్యాత్మ ఆరాధనతో దర్మముల స్థాపన జరుగుతుందన్నారు. అదే త్రైత సిద్ధాంతం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం -ప్రభోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేధిక హైదరాబాద్ కమిటీ అధ్యక్షులు గిరి, సభ్యులు శ్రీనివాసచారి, జనార్దన్‌రావు, అమరేందర్, ప్రతాప్, విజయ, చిత్రభాను, లక్ష్మి, మంజుల, జ్యోత్స్న, నవ్యశ్రీ, మధు, వెంకట్‌రెడ్డి, తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.



మూడుచింతలపల్లి మండల కేంద్రంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగిన దృశ్యం



వెంకటయ్యకు ఆర్థిక సాయం అందజేస్తున్న వడ్ల నందు

## బాధితుడికి ఆర్థిక సాయం అందజేత

**ధారూర్, ఆగస్టు 4 , ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొండాపూర్‌కాలన్ గ్రామానికి చెందిన కుర్వ వెంకటయ్యకు ప్రమాదవశాత్తు కాలుకు తీ వ్ర గాయాలయ్యాయి. సమాచారం అందు కున్న వికారాబాద్ నియోజకవర్గం బిజెపి కోఆర్డినేటర్ వడ్లనందు గ్రామానికి వెళ్లి పరిశీలిం చి పది వేల ఆర్థిక సాయం అందించారు. ఆయనతోపాటు మాజీ సర్పంచ్ పరమేష్ మాజీ ఉపసర్పంచ్ యాదయ్య గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యసేవలు



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న వడ్ల నందు

**ధారూర్, ఆగస్టు 4 , ప్రభాతవార్త:** గ్రామాలలో కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు వికారాబాద్ నియోజకవర్గం బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్లనందు అన్నారు. మండల పరిధిలోని కొండాపూర్ కలాన్ గ్రామంలో కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో ప్రజలకు వైద్యులు కీళ్ల నొప్పులు కంటి సమస్య ఉండే సంబంధించిన వ్యాధులకు తదితర వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ కలాన్‌మాజీ సర్పంచ్ పరమేష్ ఉపసర్పంచ్ యాదయ్య సీనియన్ నాయకులు సుదర్శన్‌రెడ్డి లక్ష్మయ్య శ్రీశైలం యాదయ్య లాలయ్య డాక్టర్లు అలేఖ్య, కేశవ్, హైమావతి రుత్వి క్ నిషా ప్రియా శ్రీనివాస్‌రెడ్డి వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాజీ ఏఎంసి చైర్మకు మాతృవియోగం

**నందిగామ, ఆగస్టు 4 , ప్రభాతవార్త:** నందిగామ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది షాద్‌నగర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత వంకాయల నారాయణరెడ్డి తల్లి తిరుమలమ్మ (90) మృతి చెందారు. ఎన్నో ఏళ్లుగా ఎంతో మంది నిరుపేదలకు నిలువ నీడలేని అభాగ్యులకు ఆర్థిక సాయం అందజేసి ఆదుకున్న మానవతామూర్తి తిరుమలమ్మ మృతి పట్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సేవా దృక్పథం కలిగి ఉన్న ఆమె మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు నందిగామకు విచ్చేసి ఆమె భౌతిక కాయంపై పుష్పగుచ్ఛం ఉంచి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకున్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**కేశంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని బైర్కాన్‌పల్లి గ్రామ శివారులో గల పిడర్‌లో శనివారం విద్యుత్ సమస్య ఏర్పడగా దానిని సరిచేసేందుకు వెళ్లి బాలాచారి విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడని ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. ఆదివారం మృతి మామ మధుసూదన్‌చారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బస్టాండ్ ఆవరణ, బాత్రూం ఏర్పాటు చేయాలి



భిక్షాటన చేస్తున్న పోతుగంటి మహేష్ తదితరులు

**తలకొండపల్లి, ఆగస్టు 4 , ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలకేంద్రంలో బస్టాండ్ ఆవరణ కేంద్రం, బాత్రూమ్స్ లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని పోతుగంటి మహేష్ బిజెవైఎం రంగారెడ్డి పబ్లిసిటీ జిల్లా కన్వీనర్ ఆవేదన వ్యక్తం చేశారు. తలకొండపల్లి మండలకేంద్రంలో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని గత పాలకులకు తెలియజేయడం జరిగింది. అయినప్పటికీ వారు ఏమాత్రం స్పందించలేదు. ఆదివారం పాలకులకు చిత్తశుద్ధి కలగాలనే ఉద్దేశంతో తలకొండపల్లి గ్రామ యువకుడిగా ఈ యొక్క బస్టాండ్ కేంద్రం కట్టించాలని మరియు బాత్రూమ్స్ ఏర్పాటు చేయాలని తలకొండపల్లి మండ కేంద్రంలో భిక్షాటన కార్యక్రమం చేస్తున్నాని తెలిపారు.

## బోనాల ఉత్సవాల్లో మున్సిపల్ చైర్మన్



బోనాల ఉత్స వాల్లో పాల్గొన్న మున్సి పల్ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి

**యాచారం, ఆగస్టు 4 , ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీలోగల ఆదిభట్ల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కాటమయ్య బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ బోనాలకు ముఖ్య అతిథిగా ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి హాజరయ్యారు. గత 23 సంవత్సరాలుగా గౌడ సంఘం ముత్తాత పల్లె సాంబయ్య గౌడ్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న శ్రీకాటమయ్య బోనాల కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గౌడ సంఘం కుటుంబ సభ్యులందరికీ బంధుమిత్రులకు బోనాల శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో ముందుకు సాగడానికి కాటమయ్య స్వామి వారి కృప అందరిపై ఉండాలని అన్నారు. అనంతరం గౌడ సంఘం పెద్దలు మర్రి నిరంజన్‌రెడ్డిని సన్మానించారు.

**అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఉద్యోగం సాధించిన యువకుడు**

**వర్గల్, ఆగస్టు 4 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం అంబర్‌పేట గ్రామానికి చెందిన కటికె నరేష్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఉద్యో గానికి ఎంపికయ్యాడు. టిఎస్‌పిఎస్‌సి అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజ నీర్స్ ఫలితాలు శుక్రవారం వెల్లడి కాగా రాష్ట్ర స్థాయిలో మల్టీజో న్-1 కేటగిరిలో 461 ర్యాంకు సాధించి పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి విభాగం, మిషన్ భగీరథ అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌గా ఎంపికయ్యారు. కటికె రామ్‌చందర్, అమృతభాయ్ దంపతులకు ముగ్గురు కుమారులు రాజేష్, నరేష్, వెంకటేష్‌లు ఉండగా ముగ్గురు సివిల్ ఇంజనీరింగ్ విద్య అభ్యసించారు.

## కళాశాలల యాజమాన్యాలపై కేసులు నమోదుచేయాలి

**చేవెళ్ల నియోజకవర్గం ఎస్ఎస్ఐ అధ్యక్షులు అరుణ్ కుమార్**

**మొయినాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలో ఉన్న టువటి భాస్కర ఆసుపత్రి, హైద్రాబాద్‌లో ఉన్న గైటింగెల్ కళశాల యాజమాన్యలనై క్రిమినల్ కేసులు నమోదుచేసి వెంటనే కళశాల అనుమతులను రద్దుచేయాలని చేవెళ్ల నియోజకవర్గం ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు అరుణ్‌కుమార్, కార్యాదర్శులు శ్రీనివాస్ అన్నారు, గత ముదేళ్లుగా నిరుపేద కులాలకు చెందిన ఎస్సీ,ఎస్టీ విద్యార్థుల జీవితాలతో నర్సింగ్ కోర్సులు ఇప్పిస్తామని మోసం చేయడమే కాకుండా, వారియొక్క వర్జినల్ సర్టిఫికెటలను 3దేళ్ళుగా వారి వద్ద ఉంచుకోని అడిగితే లక్షలో డుబ్బులు వసులు చేస్తున్నారని 60 మంది యువతుల జీవితాలతో చెలగాటమాడినందరిని, కళశాల యాజమాన్యలను కటీనంగా శిక్షించాలని వారిపై వెంటనే ట్రాసిటి, క్రిమినల్ కేసులను నమోదుచేసి కళశాల అనుమతులను రద్దుచేశాయలని డిమాండ్ చేశారు, లేదంటే విద్యార్థిసంఘాలతో పెద్ద ఎత్తున భాస్కర కళశాలను భాధిత తల్లి,దండ్రులతో కలిసి ముట్టడిస్తామని ఎచ్చరించారు, ఈ కార్యాక్రమంలో ఎస్ఎస్ఐ నాయకులు తధితరులు పాల్గొన్నారు,

## యూత్ కాంగ్రెస్ నేషనల్ కో ఆర్డినేటర్‌కు సన్మానం

**కొడంగల్ రూరల్, ఆగస్టు 4 (ప్రభాత వార్త):** యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు నేషనల్ కోఆర్డినేటర్‌గా ఎన్నిక కావడంతో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఆదివారం కొడంగల్‌లో యూత్ కాంగ్రెస్ నాయకులు సతీశ్‌రెడ్డి, రెడ్డి శ్రీనివాస్, అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు కృష్ణంరాజును పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మహిపాల్, నరేశ్, శ్రీనివాస్‌రెడ్డి, మహిపాల్, శ్రీనివాస్, మోహన్, చంద్రప్ప, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ హర్షనీయం

**సుప్రీం కోర్టు తీర్పుతో ఎస్సీలకు న్యాయం**



మోడీ,మంద కృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న బీసీసేన నాయకులు

**షాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ఎస్సీల వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చి తీర్పు హర్షనీయమని బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణయాదవ్, షాబాద్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మలగల సతీష్‌కుమార్‌లు అన్నారు. ఆదివారం షాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు కుల సంఘాలు, ఆయా పార్టీలకు చెందిన నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటాలు చేసి, ఎంతోమంది ప్రాణాలు పోయినాయన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ వర్గీకరణ కోసం ఎంతో సహకరించారని తెలిపారు. ఎస్సీల ఏ.బి.సి.డి వర్గీకరణ వెంటనే రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని తెలిపారు. జనాభా ప్రతిపాధికన రిజర్వషన్లు అమలు చేసి ఎస్సీలకు సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాజేందర్‌గౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు కిరణ్, నాయకులు ముక్కు విశ్వం మాదిగ, మల్లగల్ల విజయ్‌కుమార్, కృష్ణ, రాజేందర్, రాములు, కిరణ్, రవి, దినకర్ తదితరులు ఉన్నారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు

**షాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 1996-97 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం నాగర్‌గూడలో ఓ ఫంక్షన్‌హాల్‌లో 27సంవత్సరాల తర్వాత కలుసుకుని తీపి జ్ఞాపకాలు పంచుకున్నారు. చిన్నతనంలో ఏర్పడిన స్నేహబంధం ఎప్పటికి మరిచిపోనిది, విడదీయరానిదని గుర్తుచేసుకున్నారు. వ్యాపార, ఉద్యోగ, కుటుంబాల రీత్యా ఎక్కడెక్కడో స్థిరపడినవారు ఒక్కచోటికి రావడం ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. ఈరోజు ఎంతో సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు

## డిడిఎన్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

**జిల్లా అధ్యక్షులు లోకూర్తి జయతీర్ధాచారీ**

**కొడంగల్,ఆగష్టు 4ప్రభాతవార్త** కొడంగల్ పట్టణంలోని కెఎస్‌వీ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 6న మంగళవారం రోజున మధ్యాహ్నం 2:30 గంటలకు నిర్వహించనున్న (దూపదీప నైవేద్య అర్చక సంఘం)డిడిఎన్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డిడిఎన్ఎస్ జిల్లా అధ్యక్షులు లోకూర్తి జయతీర్ధాచారీ కోరారు.ఆదివారం పట్టణంలో విలేకరులతో మాట్లాడుతు డిడిఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవశర్మ మొట్టమొదటిసారిగా జిల్లాకు విచ్చేనున్న నేపథ్యంలో అర్చకులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు.అర్చకుల సమస్యలపై చర్చించుకుంటూ సాధనకు తీసుకోవాల్సిన ప్రణాళికను రూపొందించుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇందుకుగాను అర్చకులంతా సమైక్యత చాటుతూ అధిక సంఖ్యలో హాజరై ఆతీ ్మయ సమ్మేళనాన్ని విజయంతం చేయాలని అన్నారు.

## భక్తిశ్రద్ధలతో నందవరం చౌడేశ్వరీదేవి జయంతి ఉత్సవాలు



విశేష అలంకరణలో నందవరం చౌడేశ ్వరీమాత

**కొడంగల్,అగష్టు 4ప్రభాతవార్త** కొడంగల్ పట్టణ శివారులోని సిద్దనొంపు వెళ్ళే దారిలో వలసిన శ్రీనందవరం చౌడేశ్వరీ మాత జయంతి ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్దలతో నిర్వహించారు.ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ,6 గంటలకు పంచామృత అభిషేకం,11 గంటలకు అమ్మవారికి ప్రత్యేక పూజ, అలంకరణ,మంగళహాతరులు అందించారు.ఈ సందర్బంగా పరిసర గ్రామాల ప్రజలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గజ్వేల్, ఆగస్టు 4 (ప్రభాతవార్త):** 1990-94 విద్యాసంవత్సరంలో పదవ తరగతి పూర్తిచేసుకున్న పూర్వ విద్యార్థులు గజ్వేల్ పట్టణంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్‌లో ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. 30 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు గత మధుర స్మృతులను గుర్తుచేసుకుంటూ సంతోషంగా గడిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి గురువు నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరు కాగా పూర్వ విద్యార్థులు బెంగుళూరు, హైద్రాబాద్ తదితర ప్రాంతాల నుండి వారి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చాడ నందబాలశర్మ, విట్టాల మురళిమోహన్‌శర్మ, ఎలగందుల ప్రభాకర్, మామిడి రాములు, జంగం శ్రీనివాస్‌గౌడ్, రాముగారి శ్రీధర్, గౌరిశెట్టి వేణు, జాంగీర్‌పాషా, తిగుళ్ల శ్రీనివాస్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, ఎగ్గిడి రాజు తదితరులు పాల్గొన్నారు.



ప్రయాణికులకు అన్నదానం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

## ప్రయాణికులకు అన్నదానం

**కొడంగల్,ఆగష్టు 4,ప్రభాతవార్త:** ఆషాడ మాసం ముగింపు సంధర్భంగా ఆదివారం మధ్యాహ్నం కొడంగల్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కటుకం శివకు మార్ మాట్లాదుతూ... ఆషాడమాసం ముగింపు పురష్కరించుకొని ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.అంతకు ముందు ఆర్య వైశ్య సంఘం సభ్యులు వాసవిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పూరి శేఖర్,ఆకుల ప్రవీణ్, ఎల్లయ్య, మురళీ,విశ్వనాథం,సత్యసాయి భక్తులు శ్రీనివాస్ పాల్గోన్నారు.

## సన్‌రైజ్ ట్రస్టు సేవలను ఆదర్శంగా తీసుకోవాలి



మృతుని భార్యకు చెక్కు అందజేస్తున్న టీఎన్‌జీఓ జిల్లా మాజీ కార్యదర్శి ప్రవీణ్‌గౌడ్, కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్, ఆగష్టు 4, ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న అభాగ్యులకు అండగా ఆర్థికంగా ఆదుకుంటున్న సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్టు సేవలను ఆదర్శంగా తీసుకోవాలని టీఎన్‌జీవోస్ మేడ్చల్ జిల్లా మాజీ కార్యదర్శి బొమ్మగోని ప్రవీణ్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్ సీనగర్‌లోని సైన్‌రైజ్ చారిటబుల్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వ్యక్తి కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. యాదాద్రి భువనగరి జిల్లా బీబీనగర్ మండలం మక్తఅనంతారం గ్రామానికి చెందిన చెట్టేపల్లి ఆదిత్య, మాధురిల తల్లిదండ్రులు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో అనాధలు కావడంతో వారి చదువుల కోసం ట్రస్టు ద్వారా రూ.10 వేల చెక్కును అందజేశారు. ఎన్ఎఫ్‌సీనగర్‌కు చెందిన వృద్దురాలు లాల్‌బీ పక్షవాతంతో భాదపడుతుండగా కుమారుడు మానసిక రోగి కావడంతో పేద కుటుంబం కాగా ఆమెకు ట్రస్టు ద్వారా రూ.10 వేల చెక్కును ఆర్థికసాయంగా అందజేశారు. వంటలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఎన్ఎఫ్‌సీనగర్‌కు నివాసి దివాకర్‌సాహు రోడ్డు ప్రమాదంలో గాయపడి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందగా అతని భార్య ఆంధురాలు కాగా కుమార్తెలు ఉన్నారు. పేద కుటుంబం కావడంతో ట్రస్టు ద్వారా ప్రవీణ్‌గౌడ్ చేతుల మీదుగా రూ.10 వేల చెక్కును ఆర్థికసాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు వై.సుందర్‌రావు, కార్యదర్శి ఎం.శ్రీకాంత్, ట్రస్టు సభ్యులు దేవేందర్, ఐలయ్య, బంగారు బాబు, కృష్ణ, రమేశ్, లింగస్వామి, వీరారెడ్డి, మాజీ ఎంపిటిసి జంపాల రమేశ్, మల్లయ్య, ఎల్.భూపాల్, అజయ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, మల్లమ్మ, చంద్రమౌళి, ప్రభాకర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాయినాడు వరద బాధితులకు అండగా నిలుద్దాం

**సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్స చంద్రయ్య**



దుద్యాల మండలంలో విరాళాలు సేకరిస్తున్న సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు

**బొంరాస్‌పేట్,అగష్టు 4ప్రభాతవార్త** కేరళ రాష్ట్రంలోని వాయినాడు వరద బాధితులకు అండగా నిలుద్దామని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్స చంద్రయ్య పిలుపునిచ్చారు.ఆదివారం ఆయన మాట్లాడుతు దుద్యాల మండలంలో కేరళ రాష్ట్రంలోని వాయినాడు జిల్లాలో ఏర్పడిన విపరీత వరదలు విరిగిపడిన కొండ చర్యల వల్ల సుమారుగా 400 మంది ప్రజలు మరణించడం జరిగిందన్నారు.అక్కడి బాధితులకు ప్రజలకు అండగా ఉండాలని అన్నారు.అనంతరం దుద్యాల మండలంలో సిపిఎం పార్టీ అద్వర్యంలో ప్రజల నుంచి విరాళాలు సేకరించారు.అపద సమయంలో కేరళ ప్రజలకకు అండగా దేశవ్యాప్తంగా ప్రజలు సహాయ సహకారాలు అందిస్తుండడం జరుగుతుందని,అందులో భాగంగా మనం మనవంతుగా వీలైనంత సహకారం అందించాలని కోరారు.దుద్యాల మండలంలో సేకరించిన విరాళాలను కేరళ ప్రజల ప్రభుత్వానికి పంపుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మల్లయ్య,రాములు,మొగులప్ప,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీసీడీ వర్గీకరణతో సమానత్వం సాధ్యం: ప్రణయ్

**ఘట్‌కేసర్, ఆగష్టు 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 173వ వారం నిత్యపూల మాళ కార్యక్రమం నిర్వహించారు. ఎంఆర్‌పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్‌కుమార్ ముఖ్యఅతిధిగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైగా అలుపెరుగని పోరాటం చేస్తున్న ఎంఆర్‌పీఎస్‌కు సుప్రీ ంకోర్టు తీర్పుతో సంతోషం కల్గిసుందన్నారు. ఆగష్టు 2న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా రా ష్ట్రాకు ఆదేశాలు జారీ చేయడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఎంఆర్‌పీఎస్, దండోరా ఉద్యమంతో మంద కృష్ణమాదిగ నాయకత్వంలో షెడ్యూల్ కులాల జాబితాల్లోని అన్ని కులాలకు సమానంగా రిజర్వేషన్ ఫలాలు అందించడానికి వర్గీకరణ సిద్ధాంతంతో ఆవిర ్భవించిందనా న్నరు. ఆర్టికల్ 341 ప్రకారం ఏబీసీడీ వర్గీకరణ చేసే హక్కు ఉందని ఏడుగురు సభ్యుల సుప్రీంకోర్టు బెంచ్ రాష్ట్రాలకు తీర్పు వెలువరించిన సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ప్రస్థానం కోసం అరుణ్‌కుమార్ తెలియజేశారు. ఈసందర్భంగా భారత రాజ్యంగ పీఠికపై అందరూ ప్రమాణం చేశారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, నాయకులు బందారు రాందాసు, శివకుమార్, నాగేశ్, శ్రీనివాస్, సాయిలు, సత్యం, రాజేశ్‌కుమార్, కరుణాకర్, సుధాకర్, శ్రీనివాస్, నాగేశ్వర్, అంజయ్య, గంగారామారావు, కృష్ణంరాజు, జగదీష్, శ్రీరామ్, భాస్కర్, ఆనంద్, కళ్యాణ్‌శ్రీనివాస్, విష్ణు, భరత్‌కుమార్, ప్రవీణ్, అఖిల్, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి, ఆగస్టు 4 , ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండ లం రాంపూర్ గ్రామపంచాయతీ సంగాయిపల్లి గ్రామానికి చెందిన ఆరికట్ల బలరాం మృతి చెందాడు. గ్రామ బిఆర్ఎస్ నాయకులు పబ్బ సంపత్‌కుమార్ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ తెలంగాణ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి 3000 రూపాయలు అందజేశారు. మరి యు గ్రామా మాజీ వార్డు సభ్యులు ఉదయ్ తిరుపతయ్యలు కలిసి 3000 సా యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పబ్బ రాములు సుధాకర్ పబ్బ సంపత్ కుమార్ పబ్బ శ్రీను పబ్బ రమేష్ టి నరేష్ పబ్బ చెన్నకేశవులు కొమ్ము వినోద్ తదితరులు పాల్గొన్నారు.

### పెద్దూరు తాండలో..



**తలకొండపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలం పెద్దూరు తాం డలో సభవ త్‌కిరణ్ (22) అనే యవకుడు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విష యం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసు కున్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి 3000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డుమెంబర్ శ్రీను పరీందర్ సురేందర్ చందర్ చందు బాలు పాండు కృష్ణ రవీందర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**తలకొండపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్‌పల్లి గ్రామంలో ఆదివారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక అంగన్‌వాడీ టీచర్ జయమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కే ంద్రంట పిల్లల తల్లులతో కలిసి వారోత్సవాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డలకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని డబ్బాపాల వల్ల పిల్లలకు అనేక అనర్థాలు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ పంపిణీ చేసే పండి పదార్థాలను వారికి అందజేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ జయమ్మ ఏఎన్ఎం రేవతి ఆయాలు దరువుల జంగమ్మ శానముని అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా అన్నా తమ్ముళ్లు



**కేశంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త:** కేశపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికిచెందిన బైండ్ల లింగం గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో మృతి చెందాడు. లింగంకు ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు. లింగంది నిరుపేద కుటుంబం రెక్క ఆడితేగాని డొక్కాఆడని పరిస్థితి. విషయం తెలుసుకున్న పల్లె ఆనం ద్‌కుమార్ పల్లె బాలిశ్వర్లు ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శిం చి వారికి మనోధైర్యాన్ని కల్పించి వారి కుటంబ సభ్యులకు 10,000 రూపాయల ఆర్థిక అందజేశారు.ఈ కార్యక్రమంలో పల్లెబాలేశ్వర్‌తోపాటు పాము జితేందర్‌రెడ్డి సూరం శ్రీనివాస్ పెబ్బే శివకుమార్ బుర్రి మల్లేష్ గౌడ్ నల్లవోలు కరుణాకర్ రెడ్డి వట్టెల శ్రీశైలం వట్టెల మల్లేష్ బండ మల్లేష్ మావిళ్ల రమేష్ బైండ్ల శీను బైండ్ల శ్రీశైలం బైండ్ల శ్రీకాంత్‌తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో ఒకరు ఆత్మహత్య

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 4, ప్రభాత వార్త:** మద్యానికి బానిసైన భర్తను భార్య మందలించడంతో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. సంఘటన వివరాలు స్థానిక పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. పోచారంకు చెందిన నోముల సాయికుమార్ గౌడ్ ( 29 ) కారు డ్రైవింగ్ చేస్తూ కుటుంబ సభ్యులతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల సాయికుమార్ గౌడ్ మద్యం సేవిస్తూ మద్యానికి బానిసకావడంతో భార్య ప్రవలిక తాగొద్దని పలుమార్లు భర్తను మందలించింది. ఈ విషయమై భార్యభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవని పోలీసులు తెలిపారు. భర్త రాత్రి తాగి ఇంటికి రావడంతో భార్య భర్త సాయికుమార్ గౌడ్‌ను మందలించింది. రాత్రి తన గదిలోకి వెళ్లిన సాయికుమార్ గౌడ్ గడియవేసుకుని చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయం కుటుంబ సభ్యులు తలుపు తెరిచేందుకు యత్నించగా తలుపుకు లోపలినుండి గడియవేసి ఉండటంతో స్థానికులు వచ్చి తలుపుతెరిచిచూడగా సాయికుమార్ గౌడ్ ఉరివేసుకుని మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని గాంధీ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు తెలిపారు. మృతుడికి భార్య పిల్లలున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం జరిపించిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపారు.

## క్రమశిక్షణ, హాజరు తప్పకుంగా పాటించాలి: పల్లా

ఘట్‌కేసర్, ఆగష్టు 4, ప్రభాతవార్త: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఏయూ చైర్మన్-జనగాం ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఆదివారం బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఒరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పల్లా మాట్లాడుతూ అనురాగ్ విశ్వవిద్యాలయం మౌలికసదుపాయాలు, నిష్ణాతులైన అధ్యాపకులతో మంచి అధ్యయన వాతావరణంపై ప్రాముఖ్యను ఇస్తుందన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరు కావడంతో పాటు ప్రాక్టికల్‌లో ఎక్కువగా పాల్గొనాలని సూచించారు. వివిధ క్లబ్‌లను ఉపయోగించుకొని తరగతి గది కార్యకలాపాలలో పాల్గొనాలని, సబ్జెక్ట్ నాలెడ్జ్, ఇంగ్లీష్ కమ్యూనికేషన్, తాజా అప్‌డేట్స్‌లపై నేర్చుకోవడం దృష్టి పెట్టాలన్నారు. ఏయూ కులపతి యుబి.దేశాయ్, ఉపకులపతి అర్చన మంత్రి, సీఈఓ ఎస్.నీలిమ, ఇంజనీరింగ్ డీన్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



# పంచాయతీల్లో నిధులు నిల్ గ్రామాల్లో పారిశుధ్యం ఫుల్

## -దృష్టి సారించని ప్రత్యేక అధికారులు

**అల్లాదుర్గం, ఆగస్టు 4, ప్రభాతవార్త:** గ్రామ పంచాయితీల్లో నిధులు లేకపవడంతో గ్రామాలు అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. గ్రామాల్లో పారిశుద్యంపై ప్రత్యేక అధికారులు దృష్టి సారించకపోతుండటంతో గ్రామాలు అపరిశుభ్రతకు నిలయంగా మారాయని ప్రజలు మండిపడుతున్నారు. ఇందుకు సంబందించి పూర్తి వివరాల్లోకి వెళేతే... మండలంలో 16 గ్రామ పంచాయితీలు ఉండగా సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసి 7 నెలలు గడుస్తున్నా ఎన్నికల నిర్వహించకుండా ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది, కాని పంచాయితీలకు నిధులు కేటాయించకపోవడంతో ప్రత్యేక అధికారులు ప్రత్యేకంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు కాని, పారిశుద్య పనులు కాని చేపట్టడం లేదని, ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండటం లేదని ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. పంచాయితీల్లో నిధులు లేనిదే తామెల్లి చేసేదేమిటని అధికారులు అంటున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని గొల్లకుంట గిరిజన పంచాయితీ తండాలో గత 2 నెలలుగా ట్రాక్టర్ మరమ్మత్తులకు నోచుకోక చెత్తను సేకరించలేకపోతుండటంతో తండా చెత్త కుప్పగా మారి గ్రామం మొత్తం దుర్గందంలో దుర్వాసన వెదజల్లుతోందని తండా వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో దోమల స్వైర విహారం విలయతాండవం చేస్తున్నాయి, సీజనల్ వ్యాధులకు ఎక్కడ గురవుతామో అన్న భయాందోళనలో మగ్గుతున్నామని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పంచాయితీలకు నిధులు మంజూరు కాగానే ట్రాక్టర్‌కు మరమ్మత్తులు చేయించి సమస్యలు పరిష్కరిస్తామని ఎంపిడివో శంకర్ ప్రభాతవార్తకు తెలిపారు.




ముప్పారం గ్రామ పంచాయితీ కార్యాలయం (ఇన్‌సెట్‌లో అపరిశుభ్రం) దృశ్యం



ముస్లాపూర్‌లో మురుగుకాల్వలో పేరకుపోయిన మురుగునీరు



అల్లాదుర్గంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పేరుకుపోయిన చెత్తచెదారం



హద్నూర్‌లో మహాంకాళి మాతకు బోనాలను ఊరేగిస్తున్న భక్తులు

## హద్నూర్‌లో మహాంకాళి మత బోనాల సందడి

**న్యాల్‌కల్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఆషాడి మాసంలో చివరి ఆదివారం మహాంకాళి మాత అమ్మవారికి బోనాలు ఊరేగించడం మండలంలోని హద్నూర్ గ్రామంలోఆనవాయితీగా వస్తోంది. గత ఆదివారం గ్రామంలోని ఉరడమ్మకు బోనాలు సమర్పించగా ఈ ఆదివారం గ్రామంలోని శ్రీ మహాంకాళి మాత అమ్మవారికి బోనాలను ఊరేగించారు. ఆలయాన్ని రంగు రంగు పేయింట్‌లతో, మామిడి తోరాణాలతో అందంగా ముస్తాబు చేశారు. శనివారం రాత్రికి ఆలయ ఆవరణలో మహాంకాళి మాత ఒగ్గు కథను కళాకారులు వినిపించారు. ఆదివారం ఉదయం ఆలయానికి గ్రామానికి చెందిన హిందువులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నైవేద్యాలను నివేదించారు. ఇండ్ల వద్ద మహిళలు బోనాలను సిద్ధం చేసుకోగా డప్పువాయిద్యాలతో చేరుకుని ఇండ్ల నుంచి బోనాలను గ్రామ కూడలికి చేరుకుని సామూహికంగా డప్పు వాయిద్యాల మద్య, పోతురాజుల విన్యాసాలు, యువకులు కేరింతలు కొడుతుండగా గ్రామంలోని పురవీధుల గుండా బోనాలను ఊరేగిస్తూ ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలను సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదాన సౌకర్యాం కల్పించారు.

## మైకోడ్‌లో భక్తుల హోమాలు

**మనూర్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** గ్రామం సుభిక్షంగా ఉండాలని ప్రతి నెల మొదటి ఆదివారం మండలంలోని మైకోడ్ గ్రామంలో హోమ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో గత 5 సంవత్సరాలుగా గ్రామంలో హోమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఆషాడ మాసం చివరి రోజు, అమావాస్య పర్వదినం అయిన ఆగస్టు మాసంలో మొదటి ఆదివారం హోమాలు, యజ్ఞాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన హోమాల్లో గ్రామానికి చెందిన బీరప్ప దంపతులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భీమన్న, శివరాజ్, సంగమేశ్వర్, విఠల్‌రెడ్డి, రాఘురాం, మల్లుగొండ, బసుగొండ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో శ్రీకాంత్

**నారాయణఖేడ్ టౌన్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ మార్కెట్ కమిటి చైర్మన్ రేసులో మండలంలోని హంగిర్గకు చెందిన యువజన కాంగ్రెస్ నేత శ్రీకాంత్ బరిలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీకి శ్రీకాంత్ సేవలు అందించి ఉండటం, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డికి అనుచరుడిగా మసులుకుంటూ ఉండటంతో శ్రీకాంత్‌కు మార్కెట్ చైర్మన్ పదవి దక్కే అవకాశాలు అధికంగా ఉన్నాయని తెలుస్తోంది.










# పుష్పాంబరీ దేవిగా వనదుర్గా మాత

**పాపన్నపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఆషాడ మాసం చివరి అదివారం, అమావాస్య పర్వదినం కావడంతో ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయంలో అమ్మవారికి ఆలయ అర్చకులు వేకువ జామున అభిషేకం చేసి పలు రకాల లక్ష పుష్పాలతో పుష్పాంజలి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల నుంచి

### లక్ష పుష్పాలతో దుర్గమ్మకు ప్రత్యేక అలంకరణ



పుష్పాంబరీ దేవిగా పూజలందుకుంటున్న వనదుర్గ భవాని మాత

ఆలయానికి చేరుకున్న భక్తులు మొక్కు బడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీర పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించి ఒడిబియ్యం నింపి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ కమిటి చైర్మన్ సాతెల్లి బాలగౌడ్, ఆలయ ఈఓ కృష్ణ ప్రసాద్, ఆలయ సిబ్బంది రవివీర్‌కుమార్, సూర్య శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, నర్సింలు, వరుణాచారి, భత్తిని రాజు, యాదగిరి, శ్రీకాంత్‌లు తగు ఏర్పాట్లు చేశారు. ఆలయ వేద పండితులు శంకర శర్మ, పార్థివ శర్మ, మురళీధర్, రాజశేఖర్‌లు వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఎస్ఐ సారా శ్రీనివాస్‌గౌడ్ ఆలయ పరిసరాల్లో తన సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు.



బోనాలు తీసుకుపోతున్న భక్తులు

IN THE COURT OF THE HON'BLE XXI-VADDITIONALCHIEF JUDGE
CITY CIVIL COURTS:: AT HYDERABAD
O.S. No. 334of 2024

**BETWEEN:**

**1. BalaneneRajeshwar Prasad, S/o. Late B. Bhiksham**, Aged about 57 years, Occ: Business, R/o. 18-8-254/33/22, Rakshapuram Colony, Saidabad (KanchanBagh), Hyderabad-500059.

**2. Balanene Rohan, S/o. Balanene Rajeshwar Prasad,** Aged about 31 years, Occ: Employee, R/o. 7A Rocky Hill Road, Somersworth,NH 03878, United States.

**3. Balanene Rahul, S/o. Balanene Rajeshwar Prasad**,Aged about 29 years, Occ: Employee, R/o. 104-57, Queen Street North, Kitchener City, Ontario State, Canada – N2H6T7.

...Plaintiffs

AND

**1.Sub-Registrar**, Azampura, Hyderabad, Telangana.

**2. Sub-Registrar**, Abdullapurmet, Ranga Reddy District, Telangana.

3. All Concerned

...Defendants

To,
All Concerned

Whereas the above Plaintiffs have instituted a suit against Sub-Registrar Azampura, Sub-Registrar Abdullapurmet and All Concerned for declaration of Legal Heirs of deceased Late Smt. BalaneniSujatha, you are hereby summoned to appear in this Court in person or by pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on 05.09.2024 at 10.30 A.M. to respond before the Hon'ble XXIVAdditional Chief Judge, City Civil Court, Hyderabad or else the matter will be decided set ex-parte against the Defendants.

Please take notice that in default of your appearance before the above mentioned Hon'ble Court the matter will be decided set ex-parte against the defendants/ All Concerned.

**SUIT SCHEDULE PROPERTY – A**

All that House bearing Municipal No. 18-8-254/33/23, admeasuring 233.00 Sq. Yards, equivalent to 194.81 Sq. Mts, situated at Rakshapuram Colony, Saidabad (KanchanBagh), Hyderabad, Telangana and **bounded by: North**:Road, **South**: D.S.C. Residential Area,**East**: Neighbour's House No. 18-8-254/33/22, **West**: Neighbour's House No. 18-8-254/33/24

**SUIT SCHEDULE PROPERTY – B**

All that House bearing Municipal No. 18-8-254/33/17/23, in Survey No. 20, admeasuring 360.00 Sq. Yards or 302.40 Sq. Mts, situated at KanchanBagh, Hyderabad, Telangana and **bounded by: North**: Road, **South:**Neighbour's House **East**:Neighbour's House, **West:** Neighbour's House

**SUIT SCHEDULE PROPERTY – C**

All that piece and parcel of open plot of land bearing Plot No. 491 and 492 admeasuring 802 Sq. Yards and 416 Sq. Yards totally admeasuring 1218 Sq. Yards equivalent to 1018.36 Sq. Mts in Survey No. 376/26, 376/4 and 376/3/A situated at Batasingaram Village and Grampanchayath, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District under the jurisdiction of Sub-Registrar, Amberpet, Ranga Reddy District and **bounded by: North**:40' Wide Road,**South:**Plot No. 493, **East:** Plot No's. 501 to 503, **West**:60' Wide Road

**// BY ORDER OF THE HON'BLE COURT //**
**Sd/- BASIREDDY NARENDAR REDDY (ADVOCATE)**
**Pratik Reddy Law Offices**
**#102, Esteem Diamond, Door No: 6-3-354/82, Hindi Nagar, Near Saibaba Temple, Punjagutta, Hyderabad – 500082**
**Cell: 8919239210**

## ఘనంగా ఫ్రెండిష్ప్ డే

**పుల్కల్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం ఫ్రెండ్ షిప్ దినోత్సవాన్ని స్నేహితులు ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. స్నేహితులు వ్యాఫీ ఫ్రెండ్ షిప్‌డే శుభాకంక్షలు తెలుసుకుంటూ ఆలింగనం చేసుకున్నారు. చిన్నారి స్నేహితులు రబ్బర్ బ్యాండ్‌లు కట్టుకుని హ్యాపీ ఫ్రెండ్ షిప్‌డేను తెలుపుకున్నారు. మండల కేంద్రమైన చౌటకూరులో స్నేహితులు పాఠశాల ఆవరణలో కలుసుకుని కేరింతలు వేస్తూ స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకు న్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

**కొండపాక, అగస్టు 4, ప్రభాతవార్త** కుకునూరుపల్లి మండల పరిధిలోని బోబ్బాయిపల్లి, రామునిపల్లి గ్రామాలకు చెందిన రెడ్డమైన లచ్చవ్వ, రెడ్డమైన సత్తయ్య రెడ్డమైన శ్రీకాంత్, సిహెచ్. ఎల్లయ్య, పర్షరాములు గతంలో అనారోగ్యంతో బాధపడుతు అరోగ్యం బాగుపడడం కోసం ప్రైవేట్ అసుపత్రుల్లో చికిత్సలు చేయించుకున్నారు. వారికి ప్రభుత్వం తనపున చెక్కులు మంజూరికాగా అదివారం అందించారు.

## పూజలందుకున్న సంగమేశ్వరుడు

**ఝరాసంగం, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఆషాడ మాసం చివరి రోజు, అమావాస్య పర్వదినాన్ని పురష్కరించుకుని మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయం భక్తులతో సందడిగా మారింది. పలు ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి శనివారం రాత్రికే పాదయాత్రగా చేరుకున్నారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. భక్తులు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని భక్తులు స్వీకరించారు.









